**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**జాతీయ వార్తలు**

**తేదీ: 02.10.2023 సమయం: 1230 గంటలు**

**ముఖ్యాంశాలు**

**1.మధ్యప్రదేశ్ , రాజస్థాన్ లలోఈ రోజు పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తారు.**

**2. ఈ రోజు దేశ వ్యాప్తంగా గాంధీ జయంతిని జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి, ప్రధానమంత్రి మహాత్మునికి ఘనంగా నివాళులు అర్పించారు.**

**3. భారత-అమెరికా సంబంధాలను మరింత ఉన్నతస్థాయికి తీసుకెళ్లడంలో కృషి చేసినందుకు అమెరికా ప్రభుత్వం సీనియర్ అధికారులు విదేశాంగ మంత్రి డాక్టర్ జైశంకర్ ను కొనియాడారు.**

**4. వచ్చే మూడు, నాలుగు సంవత్సరాల్లో ప్రపంచంలో నంబర్ వన్ ఆటో మొబైల్ తయారీ కేంద్రంగా మనదేశం ఆవిర్భవిస్తుందని కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు**

**5. చైనాలోని హాంగ్ జౌలో జరుగుతున్న ఆసియా క్రీడల్లో మనదేశం ఇప్పటి వరకు 13 బంగారు, 21 రజత, 21 కాంస్య పతకాలతో మొత్తం 55 పతకాలు గెల్చుకుంది.**

**MP-PM VISIT**

-ప్రధానమంత్రి నరేంద్రమోదీ గ్వాలియర్ చేరుకున్నారు. 19 వేల 260 కోట్ల రూపాయల విలువైన అభివృద్ధిపనులకు ఆయన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. వెయ్యి 880 కోట్ల రూపాయల విలువైన ఐదు వివిధ రోడ్డు ప్రాజెక్టులకు

శంకుస్థాపనలు చేస్తారు.  11 వేల 895 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన ఢిల్లీ, వడోదర ఎక్స్ ప్రెస్ వే ను జాతికి అంకితం చేస్తారు. 140 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన **2 లక్షలకు పైగా ప్రధానమంత్రి గ్రామీణ  ఆవాస్ యోజన కింద నిర్మించిన ఇళ్లను , ప్రధానమంత్రి పట్టణ ఆవాస్ యోజన కింద నిర్మించిన 13 వేల ఇళ్లను ప్రారంభిస్తారు.** గ్వాలియర్, షోపూర్ జిల్లాలో వెయ్యి 530 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న జల జీవన్ మిషన్ ప్రాజెక్టులకు నరేంద్రమోదీ శంకుస్థాపన చేస్తారు. అలాగే ఐఐటీ ఇండోర్ ప్రాంగణంలో నిర్మించిన విద్యాబోధన భవనానికి ప్రారంభోత్సవం చేసి..ఇతర భవనాలకు శంకుస్థాపన చేస్తారు.

--ఎన్.ఎస్.డి

**RAJASTHAN-PM VISIT**

-రాజస్థాన్ లోని చిత్తోర్ ఘడ్ లో ఏడు వేల కోట్ల రూపాయల విలువైన వివిధ అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధానమంత్రి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తారు. ఒక బహిరంగ సభలో కూడా ప్రసంగిస్తారు. మెహసానా-బట్టిండా- గురుదాస్ పూర్ గ్యాస్ గొట్టపు మార్గాన్ని ప్రారంభిస్తారు. నాలుగు వేల 500 కోట్ల రూపాయల వ్యయంతో ఈ గొట్టపు మార్గాన్ని నిర్మించారు. అబురోడ్ లో హెచ్ పీసీఎల్ కు చెందిన ఎల్పీజీ ప్లాంట్ ను కూడా నరేంద్రమోదీ ప్రారంభిస్తారు.  ఈ ప్లాంట్ లో ఏడాదికి 86 లక్షల వంటగ్యాస్ సిలిండర్లు గ్యాస్ నింపుకుని పంపిణీకి వెళతాయి. కాగా ప్రధానమంత్రి ధర-జలవార్- థీన్ ధార్ సెక్షన్ లో ఎన్ హెచ్-12 నాలుగు వరుసల మార్గాన్ని కూడా ప్రధానమంత్రి ప్రారంభోత్సవం చేస్తారు. దీనిని 1480 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించారు. కాగా.. చిత్తోర్ ఘడ్- న్యూమిచ్ రైల్వే లైన్ తదితర డబ్లింగ్చేసిన రైలు మార్గాలను కూడా ప్రధానమంత్రి జాతికి అంకితం చేస్తారు.

--ఎన్.ఎస్.డి

DOMINICAN REPUBLIC:

-డొమినికన్ రిపబ్లిక్ ఉపాధ్యక్షురాలు రాఖేల్ పీన్యా రాడ్ రిగ్జ్ రేపటి నుంచి ఐదో తేదీ వరకు మన దేశంలో పర్యటిస్తారు. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఈ విషయం తెలియజేస్తూ మన ఉపరాష్ట్రపతి జగదీప్ dhankar ఆహ్వానం మేరకు, ఆమె పర్యటన జరుగుతోందనీ, డొమినికన్ రిపబ్లిక్ ఉపాధ్యక్షురాలు మన దేశాన్ని సందర్శించడం ఇదే మొదటిసారి అనీ తెలియచేసింది. భారత డొమినికన్ రిపబ్లిక్ ద్వైపాక్షిక సంబంధాలు రజతోత్సవ సంవత్సరంలో ప్రవేశిస్తున్న తరుణంలో జరుగుతున్న ఈ పర్యటన ప్రాముఖ్యత సంతరించుకుంది. 1999 మే 4వ తేదీన రెండు దేశాల మధ్య దౌత్య సంబంధాలను ప్రారంభించినట్లు విదేశాంగ శాఖ ఒక అధికార ప్రకటనలో తెలియచేసింది. తన పర్యటన సందర్భంగా ఆమె రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలుసుకుంటారు. భారత డొమినికన్ రిపబ్లిక్ సంబంధాల గురించి ఆమె ఒక కీలక ఉపన్యాసం కూడా చేస్తారు. లాటిన్ అమెరికా కరీబియన్ ప్రాంతంలో ఆ దేశం భారత్ కు ముఖ్యమైన భాగస్వామి. ఈ ఏడాది ఏప్రిల్ లో మన విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జయశంకర్ డొమినికన్ రిపబ్లిక్ సందర్శించిన అనంతరం ఆ దేశ ఉపాధ్యక్షురాలు మన దేశానికి వస్తున్నారు.

--ఎన్.ఎస్.డి

భారత-అమెరికా **జైశంకర్**

-భారత-అమెరికా సంబంధాలను మరింత ఉన్నతస్థాయికి తీసుకెళ్లడంలో కృషి చేసినందుకు అమెరికా ప్రభుత్వం సీనియర్ అధికారులు విదేశాంగ మంత్రి డాక్టర్ జైశంకర్ ను కొనియాడారు. భారత్ అమెరికా సంబంధాలు అత్యంత అర్ధవంతమైన భాగస్వామ్యం కలిగి ఉన్నాయని వారు పేర్కొన్నారు.డాక్టర్ జైశంకర్ ను భారత అమెరికా ఆధునిక సంబంధాల నిర్మాతగా వ్యవహరిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

అమెరికాలోని భారత రాయబారి తరణ్ జిత్ సింగ్ సంధూ, విదేశాంగ శాఖ మంత్రి గౌరవార్థం ఏర్పాటుచేసిన ప్రత్యేక విందు కార్యక్రమంలో అమెరికా అధికారులు ఈ మేరకు జైశంకర్ ను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అమెరికా అధ్యక్షుడు బైడెన్ ప్రభుత్వంలో ప్రముఖులైన అమెరికా సర్జన్ జనరల్ వివేక్ మూర్తి , విదేశాంగ శాఖ ఉప మంత్రి రిచార్డ్ వర్మ, బైడెన్ దేశీయ విధాన సలహాదారు నీర టాండన్, అమెరికా అధ్యక్ష భవన జాతీయ మాదక ద్రవ్యాల నియంత్రణ విభాగం డైరెక్టర్ రాహూల్ గుప్తా తదితరులు పాల్గొన్నారు. అమెరికా-భారత సంబంధాల నిర్మాణాలలో భారతీయ అమెరికన్లు చేసిన కఠిన శ్రమ మరుపురానిదని సీనియర్ దౌత్యవేత్త రిచార్డు వర్మ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ శతాబ్దంలోనే అత్యంత ఫలవంతమైన భాగస్వామ్యమని ఆయన పేర్కొన్నారు.

--ఎన్.ఎస్.డి

**NEW GANDHI JAYANTI:**

-జాతిపిత మహాత్మా గాంధీ 154వ జయంతి సందర్భంగా ఈరోజు దేశ ప్రజలు ఆయనకు ఘనంగా నివాళులర్పిస్తున్నారు. దేశవ్యాప్తంగానూ, విదేశాల్లో భారతీయ రాయబార కార్యాలయాల ద్వారాను ఈ సందర్భంగా వివిధ కార్యక్రమాలు జరుగుతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో బాపు సమాధి రాజ్ ఘాట్ వద్ద ఈ ఉదయం సర్వమత ప్రార్థన సమావేశం జరిగింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాజ్ ఘాట్ లో ఈ ఉదయం మహాత్మా గాంధీకి పుష్పాంజలి ఘటించారు. మంత్రులు హరదీప్ సింగ్ పూరి, డాక్టర్ జితేంద్ర సింగ్, మీనాక్షి లేఖీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే మొదలైన వారు గాంధీజీకి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధానమంత్రి జాతిపితకు ఘనంగా నివాళి అర్పించారు.

మహాత్మా గాంధీ  జయంతి సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. మహాత్మా గాంధీ ఉద్బోధించిన సత్యం అహింస అనే సూత్రాలు ప్రపంచానికి కొత్త మార్గం చూపాయని తన జీవితమంతా ఆయన అహింసకు అంకితం అవడమే కాకుండా పరిశుభ్రత మహిళా సాధికారత స్వావలంబన రైతు హక్కుల కోసం కూడా ఆయన పోరాడారని రాష్ట్రపతి తన సందేశంలో పేర్కొన్నారు. ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్ఖడ్ తన శుభాకాంక్షలు తెలియజేస్తూ వలస పాలనపై భారత్ జరిపిన పోరాటంలో సత్యం అహింస అనే మార్గదర్శక సూత్రాలుగా నిలిచాయని అన్నారు స్వేచ్ఛ సమానత్వం కోసం బాపు జరిపిన అవిశ్రాంతమైన పోరాటం భారత్ కే కాక భౌగోళిక సమాజానికి కూడా ఒక దిక్సూచి వలే పనిచేస్తుందని ఆయన చెప్పారు మహాత్మా గాంధీ అడుగుజాడల్లో నడిచి ప్రజలు స్వావలంబన సార్వజనిక సౌభ్రాతృత్వం దేశ ప్రగతి కోసం కృషి చేయాలని ఆయన కోరారు.

మహాత్మా గాంధీ బోధించిన విషయాలు ఇప్పటికీ మనకు భవిష్య మార్గాన్ని నిర్దేశిస్తున్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. మహాత్మాగాంధీ ప్రభావం ప్రపంచవ్యాప్తంగా ఉందని సమైక్యత, కరుణని మరింతగా పెంపొందించేందుకు మానవాళి యావత్తుకు స్ఫూర్తిని ఇస్తోందని నరేంద్ర మోడీ చెప్పారు.

మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా ఈరోజు దేశవ్యాప్తంగా ఆయనకు కూడా ఘనంగా నివాళులు అర్పిస్తున్నారు. దేశ రాజధానిలో లాల్ బహుదూర్ శాస్త్రి సమాధి విజయ్ ఘాట్ ను సందర్శించి ప్రధానమంత్రి శ్రద్ధాంజలి ఘటించారు.

భారత్ లో ఫ్రాన్స్ రాయబార కార్యాలయం మహాత్మా గాంధీకి ఘనంగా నివాళులర్పించింది. మహాత్ముడు ప్రవచించిన అహింస, శాంతి, సామరస్యం అనే సూత్రాలను ఫ్రాన్స్ విశ్వసించి అనుసరిస్తుందని ఒక ప్రకటనలో తెలియచేసింది.
ఈరోజు గాంధీ జయంతి సందర్భంగా ఫ్రాన్స్ రాయబారి థియరీ మాతో, రాయబార కార్యాలయంలో సిబ్బంది ఆయనకు నివాళులర్పిస్తున్నారని, ఫ్రాన్స్ లో ప్రజలకు గాంధీజీ అంటే గొప్ప ఆరాధ్య భావం ఉందనీ, అనేక ప్రదేశాల్లో ఆయన విగ్రహాలను కూడా ప్రతిష్టించారని రాయబార కార్యాలయం తెలియజేసింది.

--ఎన్.ఎస్.డి

**JITENDRA SINGH - SCIENCE/LANG:**

- శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాలను భారతీయ భాషలతో అనుసంధానం చేయవలసిన అవసరం ఉందని కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు న్యూఢిల్లీలో నిన్న టెక్నాలజీ భారతీయ భాష సదస్సులో మాట్లాడుతూ ఆయన ఇంగ్లీష్ భాష మాట్లాడే లేనివారు అనేకసార్లు విద్యారంగంలో భాషాపరమైన ఆటంకాలను ఎదుర్కొంటారని అన్నారు బ్రిటిష్ కాలంలో అమల్లోకి పెట్టిన విద్యా విధానం ఇంగ్లీష్ భాషని విజయానికి సోపానంగా ప్రచారంలో పెట్టిందని ఆయన అన్నారు స్థానిక భాషల గురించి కేవలం ప్రచారం చేపట్టి సూక్తులు చెప్పడం కాదని ఆ భాష అభివృద్ధికి అవసరమైన ప్రోత్సాహకాలను కూడా అమలు చేయాలని డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. విద్యార్థులు ప్రత్యామ్నాయాలు లేని పరిస్థితులు బంధీలుగా ఉండిపోయారని విధానంలో మార్పు వల్ల వారికి మెరుగైన వృత్తి జీవితం లభిస్తుందని మంత్రి చెప్పారు.

--ఎన్.ఎస్.,డి

**MANDAVIYA - ORGAN DONATION**:

-ఆయుష్మాన్ భవ ప్రచార కార్యక్రమం కింద 50 వేలమందికి పైగా ఇంతవరకు అవయవ దానం చేస్తామని వాగ్దానం చేశారు. గత నెల ఈ కార్యక్రమాన్ని గుజరాత్ లోని గాంధీనగర్ లో ప్రారంభించారు. అవయవ దానానికి ముందుకి రావాలని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి Mansukh Mandaviya సామాజిక మాధ్యమాల్లో పిలుపునిచ్చారు.

--ఎస్.ఎస్.డి

ఆసియా గేమ్స్- 9వ రోజు

- చైనాలోని హాంగ్ జౌలో జరుగుతున్న ఆసియా క్రీడల్లో మనదేశం ఇప్పటి వరకు 13 బంగారు, 21 రజత, 21 కాంస్య పతకాలతో మొత్తం 55 పతకాలు గెల్చుకుంది. కాగా ఈ రోజు 9వ రోజు ఆటల్లో భారత మహిళ కబడ్డీ జట్టు మొదటి గ్రూప్ ఆటలో జట్టు చైనీస్ థాయి పైతో ఆడుతుంది. టేబుల్ టెన్నిస్ డబుల్స్ సెమీ ఫైనల్లో మహిళా జట్టు ఉత్తర కొరియాతో ఆడుతుంది. కాగా.. నిన్న ఒక్కరోజు పోటీల్లోనే భారత్ 15 పతకాలు గెలుచుకుంది. బ్యాడ్మింటన్ లో మహిళల పురుషుల జట్టు చైనా చేతిలో ఓడిపోయి వెండి పతకం, డబుల్ విభాగంలో **Dhruv Kapila / Sai Pratheek** కూడా వెండి పతకం, మహిళల 10 మీటర్ల hurdle పరుగులో జ్యోతి ఎర్రజి రజత పతకం గెలుసుకున్నారు.. లాంగ్ జంప్ లో **Sreeshankar Murali** రజత పతకం గెలుచుకున్నారు.

--ఎస్.ఎస్.డి

JEETENDRA TSP I 01.10.2023

**MAJ GEN KACKER-NEPAL**

Maj Gen Alok Kacker today concluded his “successful and productive” visit to Nepal during which he held talks with the Nepal Army’s top leadership and discussed ways to strengthen bilateral military ties. The Indian Embassy in a statement said that during his six-day visit, Maj Gen Kacker called on Nepal Army chief Gen Prabhu Ram Sharma, who is also Hony General of the Indian Army, and discussed furtherance in military bilateral relation of India - Nepal and strengthening Army to Army connect.

NET/2348HRS

**SKS FSP-II 02.10.2023**

**REV ASIAN GAMES DAY 9**

In the 9th day of the Asian Games 2023 at Hangzhou, India’s Kabaddi campaign kicks off today with the women’s team facing Chinese Taipei in its first group game. Table tennis women’s doubles duo Sutirtha Mukherjee and Ayhika Mukherjee will face North Korea in the semi-finals today. Athletics will be in focus after Indian track and field stars won nine medals yesterday. India's Tejaswin Shankar, a high jump national record holder, finishes 4th in the 100 metre event. Amlan Borgohain, in men’s 200m, and the Indian mixed 4x400m quartet will run for glory today. The Indian men’s hockey team will aim for five wins in five as they take on Bangladesh in the final Pool A match today. India vs DPR Korea is also on the agenda in the women’s basketball quarter-final. Indians will also contest in four canoeing medal events today. Medals are also on offer in the equestrian jumping team and individual final. Archery, bridge, chess, diving, kurash, roller skating, sepaktakraw and squash will also feature Indian athletes. Meanwhile, in the skating, India's men and women teams, bagged a bronze medals this morning. So far, India are 4th in the medal tally, with 55 medals including 13 Gold, 21 Silver & 21 Bronze.<>

**JEETENDRA/NET/CB/0800 HRS**